రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

# ప్రకాశం



జిల్లా వార్తలు



# మూడో రోజు.. 3 గంటలు పారిశుధ్యంపై పోరుబాట





* కందుకూరు పట్టణంలో కలియ దిరిగిన ఎమ్మెల్యే ఇంటూరు
* వార్డుల్లో తిరుగుతూ.. చెత్తపై సమరశంఖారావం పూరిస్తూ..
* డ్రైనేజీలు పరిశీలన, పూడికలు తొలగించేలా అధికారులకు ఆదేశం
* ఏడాదిలోగా కొత్త కాలువల నిర్మాణం పూర్తి
* ఈనెల 20 నెలల్లో రూ.40కోట్లకుపైగా అభివృద్ధి పనులు
* గత ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు
* దోచుకోవడం.. దాచుకోవడానికే అప్పటి నేతలు పరిమితమయ్యారు
* కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు, ఏప్రిల్ 18 (జాతీయ వార్త):** ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.. 3వ రోజు శనివారం కందుకూరు పట్టణంలోని 7వ వార్డు పోలీసు పెట్రోల్ బంక్ దగ్గర నుంచి సంతోష్ నగర్ మీదుగా విక్కిరాలపేట రోడ్డు వరకు పర్యటన సాగించారు. ఆ తర్వాత 6వ వార్డు బీసీ హాస్టల్ రోడ్డు నుంచి మహమ్మదీయ మసీదు, మక్కా మసీదు ప్రాంతాల్లో సుమారు 3 గంటలపాటు మున్సిపల్ కమిషనర్ అనూష, పార్టీ నేతలతో కలిసి వీధుల్లో తిరుగుతూ... డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించారు. డ్రైనేజీల్లో పూడికలు తీయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానికులకు సైతం చెత్త రోడు కాలువలు, రోడ్లపై వేయవద్దని సూచనలు చేశారు. పరిశుభ్ర కందుకూరు మన లక్ష్యం కావాలని ఎమ్మెల్యే హితవు పలికారు. జగన్ ప్రభుత్వంలో కందుకూరు పట్టణంలో ఇసుమంతైనా అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. ఆ పార్టీ నేతలు దోచుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని, ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన వారికి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో మున్సిపాలిటీ పరిధిలో ఎంత అభివృద్ధి చేస్తున్నామో ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ 20 నెలల్లో 40 కోట్లకు పైగా పనులు చేయించానన్నారు. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, కొత్తగా సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, శివారు ప్రాంతాలకు తాగునీరు, పాత విద్యుత్ స్తంభాలు,



వైర్లు మార్చడం, పేరుకుపోయిన చెత్తను తరలించడం... లాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 6, 7 వార్డుల్లో సుమారు 20 సంవత్సరాల క్రితం ఇటుకలతో నిర్మించిన కాలువలు చాలావరకు శిథిలావస్థకు చేరగా... వాటి స్థానంలో కాంక్రీట్ కాలువలను నిర్మించేందుకు అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, వార్డు అధ్యక్షులు నాయబ్ రసూల్, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బాషా, నసీర్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఫిరోజ్, చెరుకూరి కోటేశ్వరరావు, కల్లూరి వేణు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, ఉప్పుటూరి శ్రీను, కొచ్చర్ల శ్రీను, మర్రిపూడి శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, అశ్విని సుధారాణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ కందుకూరే లక్ష్యం!



కందుకూరు పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు మున్సిపాలిటీకి తాగునీటిని అందించే రామతీర్థం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను అధికారులు, నేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పంప్ హౌస్ కు వెళ్లి, నీటిని ఫిల్టర్ చేసే విధానాన్ని గమనించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చుట్టూ వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు... జమ్ము, ఇతర వ్యర్థాలు తొలగిస్తున్న పనులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా, అధికారులు నేతలతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మరియు పర్యావరణ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం, నీటివనరులను సద్వినియోగం చేసుకోవడంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే చెరువులు, కుంటలకు నీరు వచ్చే కాలువలలో గుర్రపుడెక్క, చెత్త తొలగించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్క వృధాగా పారేయకుండా, దానితో సేంద్రియ ఎరువులు, ఇతర ఉపయోగకరమైన వస్తువులు తయారు చేసుకునే విధానాన్ని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నేతలు కూనం నరేంద్ర, ముచ్చు వేణు, పువ్వాడి కోటయ్య, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీను, యర్రా ముసలయ్య, పువ్వాడ మురళి, గడ్డం మాలకొండయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, గుర్రం మధు, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, పార్వతి, అశ్విని, నల్లూరి సూర్యనారాయణ, నాదెండ్ల మధు, షేక్ కాలేశా, మమ్ముషా, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం



## ఈతకు వెళ్లి బాలుడు మృతి

**లింగసముద్రం, ఏప్రిల్ 18 (జాతీయ వార్త):** రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన విద్యార్థి చెక్ డ్యామ్ లో శవమై తేలిన సంఘటన లింగసముద్రంలో చోటుచేసుకుంది. లింగసముద్రం ఎస్ఐ రాంబాబు అందించిన వివరాలిలా ఉన్నాయి. లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాల వారి పాలెం ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం శివకుమార్, షిబ కుమారుడు గడ్డం వినయ్ (14) కందుకూరు ఎస్సీ హాస్టల్లో ఉంటూ కందుకూరు బాయ్స్ హై స్కూల్లో ఏడో తరగతి చదువుతున్నాడు. పరీక్షలు పూర్తి అవడంతో తల్లిదండ్రులు ఇంటికి రమ్మని చెప్పడంతో ఈ నెల 14వ తేదీన కందుకూరు నుండి ఇంటికి వచ్చాడు. డాన్స్ నేర్చుకుంటానని ఇంటి నుండి బయటకు వచ్చిన వినయ్ స్నేహితులతో కలిసి లింగసముద్రంలోనే బిసి బాలుర వసతి గృహం ఎగువ ప్రాంతంలో కొండకు సమీపాన ఉన్న చెక్ డాంలో ఈతకు వెళ్లారు. వినయ్ నీటిలో మునిగి బయటకు రాకపోవడంతో భయపడిన స్నేహితులు అక్కడినుండి వచ్చేసి ఎవరికి చెప్పకుండా ఎవరింటికి వారు వెళ్ళిపోయారు. కుమారుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెండు రోజుల నుండి గాలిస్తున్న ఎలాంటి ఆచూకీ దొరకకపోవడంతో, బయటికి వచ్చిన స్నేహితులను విచారించగా వారు ఇచ్చిన సమాచారం మేరకు వెతకడం మొదలుపెట్టారు. శనివారం ఉదయం చెక్ డ్యామ్‌లో శవమై ఉన్న వినయ్‌ను గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్సై రాంబాబు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేస్తే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వినయ్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. జంపాల వారి పాలెం ఎస్సీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అంతర్గత రోడ్డుపై వేసిన బొడ్డురాయిని తొలగించండి



**లింగసముద్రం, ఏప్రిల్ 18 (జాతీయ వార్త):** లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారిపాలెం ఆదిఆంధ్ర కాలనీ పక్కనే ఉన్న అంతర్గత రోడ్డుపై వేసిన బొడ్డురాయిని తొలగించాలని కాలనీవాసులు పట్రా అవినాష్, రాజు, జి అజయ్, జి ఏసురత్నం,పట్రా విలియం మరో 15 మంది యువకులు శనివారం అధికారులకు పిర్యాదు చేశారు. లింగసముద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులకు, తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్యకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీఓ శ్రీనివాసులుతో మాట్లాడుతూ ఇదే పంచాయతీలోని వాకమళ్లవారిపాలెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కాలనీలో ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న అంతరత రోడ్డుపై బొడ్డురాయి వేశారని, ఇది తమకు అరిష్టమని, తమ కాలనీకి కీడు జరిగే అవకాశం ఉందని, దీనిని అక్కడి నుండి తొలగించి, పక్కనే వారి పొలిమేర హద్దులో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాను ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఎంపీడీఓ శ్రీనివాసులు చెప్పారు.



## కార్పొరేట్ తరహా..

# వైద్యం అందించండి

* రోగులకు ఇబ్బందులు రానీయొద్దు * బాధ్యతతో సేవలు అందించాలి * రాత్రివేళల్లో వైద్యులు ఉండడం లేదన్న ఫిర్యాదులు * ఇకపై రాత్రివేళ తనిఖీలకు వస్తా * మందులు బయట నుంచి తెచ్చుకోవాలన్న చీటీలు వద్దు * ఎమ్మెల్యే ఇంటూరి * ఏరియాసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం



**కందుకూరు, ఏప్రిల్ 18 (జాతీయ వార్త):** కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు, చుట్టుపక్కల 10 మండలాల నుంచి రోగులు వస్తున్నారు. వారందరి పట్ల సహనం, ప్రేమ, బాధ్యతతో సేవలు అందించండి. అన్ని మందులు అందుబాటులో ఉంచుకోండి. రోగులకు ఎక్కడా ఇబ్బంది రానివ్వద్దు. వారంతా పేదలేనన్న సంగతి దృష్టిలో పెట్టుకొని పనిచేయాలి... అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. ఏరియా వైద్యశాలలో శనివారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిబ్బంది నియామకం, మందులు, ఫర్నిచర్ కొనుగోలు, నూతన భవనాల నిర్మాణం, వైద్య సేవల గురించి సుదీర్ఘంగా చర్చించారు. రాత్రివేళల్లో డాక్టర్లు, కొంతమంది సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, దీనిపై రోగులనుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఇకనుంచి రాత్రివేళ తనిఖీలకు వస్తానని హెచ్చరించారు. మందులు బయట నుంచి తెచ్చుకోవాలంటూ.. చీటీలు రాసిచ్చే విధానానికి ముగింపు పలకాలని సూచించారు. అలాగే రోగులు వేచి ఉండేందుకు మరిన్ని బల్లలు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తంగా పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఇన్ పేషంట్ వార్డులకు వెళ్లి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఆహారం, ఇతర సౌకర్యాల గురించి రోగులతో మాట్లాడారు. నూతన భవనాల నిర్మాణాన్ని పరిశీలించారు. గుండె నొప్పి, పాముకాటు వంటి సందర్భాల్లో అవసరమయ్యే ఖరీదైన ఇంజక్షన్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. 24వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మధిర మధు, తన తండ్రి వీరబ్రహ్మాచారి జ్ఞాపకార్థం... 29 వేల విలువైన రెండు వాటర్ కూలర్లు, నెబ్యులైజర్లు, డ్రెస్సింగ్ బిన్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంద్రాణి, అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, మువ్వల భూషయ్య తదితరులు పాల్గొన్నారు.










## డ్వాక్రా వ్యవస్థ సీఎం చంద్రబాబు..

# మానస పుత్రిక

* పొదుపు సంఘాలు ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక భరోసా * రాష్ట్రంలో 25 వేల మంది వీవోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ * మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేయాలన్నదే సీఎం లక్ష్యం * మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి * కొండపిలో వీవోఏలకు 5 జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి డా.స్వామి

**కొండపి, ఏప్రిల్ 18 (జాతీయ వార్త):** డ్వాక్రా వ్యవస్థ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో సెర్ప్ ఆధ్వర్యంలో వీవోఏలకు 5 జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... డ్వాక్రా సంఘాలు సీఎం చంద్రబాబు నాయుడి మానస పుత్రిక అన్నారు. నాడు సీఎంగా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. పొదుపు సొమ్ము చెల్లింపుల్లో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకత కోసమే 5జీ టెక్నాలజీని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 25 వేల మంది వీవోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు సులభతరంగా ఉండేందుకు ఈ నారీ, మన డబ్బులు మన లెక్కలు యాప్ లు తీసుకొచ్చామని తెలిపారు. మహిళలని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546